సంపుటం 11 సంచిక 207 | రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

20-6-58 హైదరాబాదు శుక్రవారం | సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. | 4 పేజీలు 7 నయాపైసలు

100989

తూర్పు పాకిస్తానులో శ్రీసర్కార్ ప్రభుత్వం

ఢాకా, జూన్ 19. తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అతవుర్ రహమాన్ ఖాన్ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయ వలసిందిగా కృషిక్ శ్రామిక పార్టీ నాయకుడైన అబుహుసేన్ సర్కార్ ను కోరారు. అంతకు అంగీకరించారు. రేపు ఉదయం 9-30 గంటలకు ఆయన ప్రమాణస్వీకారం చేస్తారు. నేటి సాయంత్రం తిరిగి సమావేశమైన శాసనసభను ఎట్టి కార్యక్రమాన్ని నిర్వహించకుండానే డిప్యూటి స్పీకర్ రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో ప్రతిపక్ష తీర్మానం గెలుపొందిన ఫలితంగా గతరాత్రి ఖాన్ మంత్రివర్గం రాజీనామా యిచ్చింది.

గొప్ప వేలం

పాతలస్సు డిపో వెనుకవైపు ఉస్మాన్‌షాహిలో 3 హాలులు నెం. 151 నుండి 154 గలిగిన రెండంతస్తుల బంగ్లా కేంద్రమధ్యన నవీనమైన అన్ని సౌకర్యములు గలిగి నెలకు రు. 280/- కి రాయ వచ్చునన్నట్టి దానిని 22-6-58 ఆదివారం ఉ॥ 9-0 గంటలకు వేలం వేయబడును.

గఫూర్ & సన్స్ ఆక్షనీర్స్
ఛత్తాబజార్, హైద్రాబాద్

సైప్రస్‌పాలనలో బ్రిటన్‌తోబాటు టర్కీ, గ్రీస్‌లకు భాగస్వామ్యం

కామన్స్‌సభలో బ్రిటన్ కొత్తపథకాన్ని వివరిస్తూ ప్రధాని మాక్మిలన్ ప్రసంగం

లండన్, జూన్ 19

బ్రిటిష్ ప్రధాని హెల్డురా మాక్మిలన్ నేడు కామన్సు సభలో సైప్రస్ సమస్యకు కొత్త పథకాన్ని ప్రకటిస్తూ గ్రీస్, టర్కీల భాగ స్వామ్యాన్ని కోరాడు. సైప్రస్ దీవిలోని వర్గాలు, బ్రిటన్, గ్రీస్, టర్కీ ప్రభుత్వాలు కలసి సైప్రస్ పరిపాలనా బాధ్యతను నిర్వహిస్తాయి.

ఈ భాగస్వామ్యానికి గ్రీస్, టర్కీలు అంగీకరించేటట్లయితే సైప్రస్ సమస్య శాశ్వత పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం సహాలంలో తగు చర్యను గైకొంటుందని ఆయన న్నారు.

ఈ సంయుక్త పాలనలోకూడ బ్రిటన్‌కు కొన్ని స్థావరాల్ని రిజర్వు చేయాలి.

నేటో రాజ్యాలతో చర్చల నిమిత్తం ఈ పథకాన్ని ప్రకటించడంలో జాప్యం జరిగినా అ-చర్చల ఫలితంగా పథకం ఏమీ మారలేదని మాక్మిలన్ అన్నారు. నేటో రాజ్యాలు ఈ విషయమై సుహృద్భావాన్ని కనబరిచినవని ఆయనన్నారు.

ఈ పథకం ప్రకారం సైప్రస్‌లోని రెండు వర్గాలకూ ప్రత్యేకంగా ప్రతినిధుల సభలుంటాయి వర్గ వ్యవహారాలలో అంతిమ శాసనమండలి ఉంటుంది

వర్గ వ్యవహారాలు. అంతర్గత భద్రత మినహా మిగిలిన అంతర్గత వ్యవహారాల్ని గవర్నర్ అధ్యక్షతలో సమావేశమయ్యే కౌన్సిల్ చూస్తుంది. ఉభయ వర్గాల ప్రయోజనాలూ పరిరక్షించబడేటట్లు గవర్నర్ చూడాలి.

సైప్రస్‌పట్ల బ్రిటన్, టర్కీ, గ్రీస్‌లకు సంబంధం ఉన్నందున గవర్నర్ ఈ విధానాన్ని అమలు జరపడానికి గ్రీస్, టర్కీలు చేరు ప్రతినిధి నియమించవచ్చునని ఆ పథకం ఉన్నది.

క్రమేణా అత్యవసర పరిస్థితి తొలగిపోయే పరిస్థితి ఏర్పడగలదనే ఆశాభావాన్ని ఆవర్తకం వ్యక్తపరచినది.

లెబనాన్‌లో పోరాటం

తీవ్రంగా ఉన్నదని కైరో రేడియో కథనం

కైరో, జూన్ 19

ఉత్తర లెబనాన్‌లో ప్రభుత్వదళాలకూ, తిరుగుబాటు దారులకూ మధ్య ఘోరమైన పోరాటం కొనసాగుతున్నదని కైరోరేడియో పేర్కొన్నది. తిరుగుబాటు దారుల నాయకుడు మాజీప్రధాని అబ్రిహామదు తిరుగుబాటుదారుల్ని చెదరగొట్టడానికిప్రభుత్వం జెట్ విమానాలను ఉపయోగిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో కులాలు, పార్టీలు

లోహియా అభిప్రాయాలు

హైద్రాబాద్, జూన్ 19

సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా గత రాత్రి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశంలో విప్లవాన్ని తేవాలనుకొనేవారు హరిజనులతో అన్ని తక్కువ కులాల సమైక్యతకు కృషిచేయాలన్నారు. అట్టి సమైక్య ప్రతిపక్షం "ఉన్నత కులాల" వారు తమ పదవుల్ని విరమించుకోడానికి దోహదం చేస్తుందని ఆయన న్నారు.

తమ పార్టీ నేటి సమాజంలోని కుల వ్యవస్థను పూర్తిగా నాశనం చేయగోరుచున్నదన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితి ఉన్నదని లోహియా అన్నారు రెడ్డి కులంలో ఎక్కువమంది కాంగ్రెసు, కమ్మ కులంలో అధికులు క్యూనిస్టు పార్టీని బలపరుస్తున్నారని ఆయన న్నారు. (యు.పి.ఐ.)

శ్రీరాములును గెలిపించండి

పట్టభద్రులకు జె. వి, మాడపాటి ప్రభృతుల విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 19

పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు. ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి నర్సింగరావు, శ్రీ నరోత్తమరెడ్డి, ఎం. పి; సికింద్రాబాద్ మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు; హరిశ్చంద్ర హెడా, ఎం. పి; షాబుద్దీన్ అహ్మద్‌ఖాన్, ఎం. ఎల్. ఏ; వాసుదేవ నాయక్, ఎం.ఎల్.ఏ, హైద్రాబాద్ మేయర్ శ్రీ కిషన్‌లాల్ ప్రభృత 11 గురు ప్రముఖులు నేడొక విజ్ఞప్తి ప్రకటనను విడుదల చేస్తూ తెలంగాణ పట్టభద్రుల నియోజక వర్గంనుండి ఎగువసభకు పోటీ చేస్తున్న ప్రముఖ న్యాయవాది శ్రీ సి. శ్రీరాములుకే తమ తొలి ఓటును వేయవలసిందిగా పట్టభద్రుల్ని కోరారు.

జూన్ 22 వ తేదీన తెలంగాణ పట్టభద్రుల నియోజక వర్గంనుండి ఎన్నికలు జరుగుతాయి.

శ్రీరాములు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ప్రముఖ న్యాయవాది అనీ, బార్ కౌన్సిల్ సభ్యుడనీ వెనుకబడిన తరగతులు, అతిమజాతివారి సంక్షేమానికి యితోధిక కృషిచేస్తున్నారనీ వారు పేర్కొన్నారు అనేక సాంఘిక, విద్యా సంస్థలతో శ్రీరాములు గారికి సంబంధం ఉన్నది.

హంగెరీ ఉరితీతలు

ఐక్యరాజ్యసమితి కమిటీ సమావేశం

ఐక్యరాజ్యసమితి, జూన్ 19

హంగరీలో మొన్న మొన్న ఇమ్రీ నాగే మున్నగు వారిని ఉరితీసిన సంఘటనల గురించి చర్చించడానికి యీ వారాంతంలో ఐక్యరాజ్యసమితి హంగెరీ కమిటీ సమావేశం కాగలదని నేడిక్కడ వెల్లడింపబడింది.

1956లో యీ కమిటీ ఐదు రాజ్యాల సభ్యత్వంతో ఏర్పాటయింది హంగెరీ విప్లవం, సోవియట్ జోక్యాలను గురించి నివేదించడానికి యిది ఉద్దేశింపబడింది. ఆస్ట్రేలియా, సిలోన్, డెన్మార్క్, ట్యునీషియా, ఉరుగ్వే దేశాలకు ప్రాతినిధ్యంగల యీ కమిటీ అధ్యక్షుడు రోనాల్డు వాకర్ (ఆస్ట్రేలియా).

.....

రేవు కార్మికుల సమ్మె

బొంబాయి, జూన్ 19

రేవు కార్మికుల సమ్మె నేడు నాల్గవరోజున బొంబాయి, కలకత్తా, మద్రాసు, విశాఖపట్నం రేవులలో యథాతథంగా కొనసాగింది. సైనికులు, తరితరులు సహాయంతో ఓడలనుండి సరుకులు దింపడం, ఎక్కడంలో నేడు మరికొంతమేర జరిగింది. సమ్మెలో కొత్త పరిణామాలేవీ లేవు.

కాంగ్రెస్ దేశాన్ని బ్రహ్మాండంగా ముందుకు తెచ్చింది

దీనిని కాదనగల వారున్నారా? అని ధేబరు ప్రశ్న

కటక్, జూన్ 19

కాంగ్రెస్ ప్రభుత్వం క్రింద దేశం ప్రతిరంగంలో బ్రహ్మాండంగా పురోగమించినదన్న సత్యాన్ని ప్రతిపక్షులు కాదని నిరూపించ గలిగితే ఆవిధంగా చేయవచ్చునుఅని కాంగ్రెసు అధ్యక్షులు ధేబర్ సవాల్ చేశారు.

దేశప్రగతి అంతెలలో కాదని వాస్తవంగానే భాగ్రా నంగల్ దామోదర్ లోయ హీరాకుడ్ లాంటి పనులు చేపట్టబడినవని వీరన్నారు.

కటక్ జిల్లా 7వ రాజకీయ మహాసభను ప్రారంభిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పైగల అకుంఠిత విశ్వాసాన్ని బట్టి అది గొప్పగొప్ప పనులు చేయ సాధ్యమైనదని ఇంకా అభివృద్ధికై పెద్ద ప్లానులు వేయగలరని అన్నారు వీరు. కాంగ్రెస్ ధ్యేయం సాంఘిక సమానత్వం, ఆర్థిక పురోభివృద్ధి

దేశపరిస్థితుల ప్రస్తావిస్తూ ఒరిస్సా, బిహార్, పశ్చిమ బెంగాల్ లలో వర్షాలు లేక కాటక పరిస్థితులు ఏర్పడినవని అన్నిటికన్న నీటికరువు గొప్పదని ఆహారకొరత ఇతర ప్రాంతాల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొని తీర్చుకొనవచ్చునుగాని ఇది అలా సాధ్యం కాదని ధేబర్ అన్నారు. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెసు వార్డులు గ్రామాలకు వెళ్ళి చేయవలసిన సేవ చాలా ఉన్నదన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలో గణతంత్ర పరిషత్తు, పి. యస్. పి, కమ్యూనిస్టు పార్టీలు తమకు అధికారం అప్పగించబడాలని కాంక్షించాయని అయితే యీ అధికారం ఇవ్వడమనేది ప్రజల పనికాని కాంగ్రెసు పనివాదని ప్రజలు వారిని ప్రభుత్వ నిర్వహణకై ఇంతవరకు చేసిన సేవ ఏమిటని ప్రశ్నింపగలరని ధేబర్ ప్రశ్నించారు.

"ప్రజలు ఓటుచేయడం వల్లనే కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చినది. కాంగ్రెసు స్వయంగాకోరి అధికారాన్ని తెచ్చుకోలేదు. ఇతర రాజకీయ పక్షాలలో ఏవిధంగానయినా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి ప్రజలు కాంగ్రెసును అధికారంలో ఉంచదలచుకున్నా అది చేతులు ముడుచుకొని కూర్చొనవలసిన అవసరం లేదు. నిర్మాణ కార్యక్రమ రంగం దానికి ఉండనేఉన్నది"

లెబనాన్‌కుభారతీయ సైనికపరిశీలకులజట్టు ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 19

లెబనాన్‌కుభద్రతాసమితిఏర్పాటు చేసే పరిశీలకుల జట్టులో పనిచేసే నిమిత్తం భారతీయ సైనిక పరిశీలకులజట్టు (మొత్తం 9 మంది) యీ వేళ ఐ ఎ ఎఫ్ వైకౌంట్ విమానంలో బయలు దేరి వెళ్ళారు.

మహిళా విద్యార్థి వసతి గృహం

విరాళాలు యిచ్చినవారికి ధన్యవాదాలు

భువనగిరి, జూన్ 19

భువనగిరి మహిళా విద్యార్థి వసతి గృహ స్థాపనకొరకు ఈదిగువ దాతలు విరివిగా విరాళములిచ్చి ప్రోత్సహించిరి:

చల్లూరు గ్రామరైతులు రు. 195, గౌరాయెపల్లి రైతులు 100, యస్. కూచిరెడ్డి 100, మల్లాపురం కొండల్ రెడ్డి 100, ధన్‌రెడ్డిగూడెం నారాయణ రెడ్డి 50, గూడ గోపాల్ రెడ్డి 50, తుమ్మల అనంతరెడ్డి 25, తుమ్మల పాపిరెడ్డి 25, పి వి. నారాయణ 20, చికినాల నారాయణ 15, దుబాల కొండల్ రెడ్డి 25, కాల్వపల్లి నారాయణ రెడ్డి 15, కాల్వపల్లి కొండల్ రెడ్డి 10, కె రఘుపతిరెడ్డి 5, కె. మోహన్ రెడ్డి 5, పిరారెడ్డి 5, పి చెన్నారెడ్డి 5, నవలోలు రాజిరెడ్డి 5, నవలోలు నర్సిరెడ్డి 5, నవలోలు పాపిరెడ్డి 3, సీర సాయిలు 2, అర్థాల రాములు 3, పిరిచెల్లి నర్సింహారెడ్డి 10, రాజా రామిరెడ్డి 5, ఇప్పు నర్సయ్య 2, దుంపల రాజిరెడ్డి 2, 2 రాజమల్లారెడ్డి 1, అనంతరెడ్డి 2, బ్లూరి జనార్దన రెడ్డి 3, కె. రాఘవ రెడ్డి 10, పి. రాంరెడ్డి 5, కక్కెల్కు పాయిలు 3, ఖానగంటి సీతారాంరెడ్డి 3, నవలోలు చంద్రారెడ్డి 10, నవలోలు కిష్టారెడ్డి 5, కక్లేం రాజయ్య 5, సముద్రాల విశ్వనాథం 7, జి పెంటయ్య 2.

వీరికి మహిళావిద్యార్థివసతిగృహం తరఫున ధన్యవాదాలు అందజేయబడుతున్నవి.

ఉభయ సభల సంయుక్త సమావేశానికి రాష్ట్రపతి ప్రారంభోత్సవం

జులై 2 వ వారంలో

హైద్రాబాద్, జూన్ 19

జులై రెండవ వారంలో రాష్ట్ర శాసనసభ ఎగువ సభల సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదును అభ్యర్థించామని నేడు ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

ఎగువసభకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరపడం ఒక ప్రత్యేక గౌరవం అనీ అది శాకశాశీయంగా ఆంధ్ర ప్రదేశ్‌కు లభిస్తున్నదనీ ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హైద్రాబాద్‌లో మకాం చేయడానికి విచ్చేస్తున్న సంగతి ఎల్లరెరిగినదే. ఆయన ఇక్కడ నాలుగు వారాలుంటారు. ఈ సమయంలోనే యీ ప్రారంభోత్సవం జరుగుతుంది

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రపతి ఆగమనానంతరం ఆయన వీలును తెలుసుకొని ఏర్పాటు చేయబడుతుంది (ఎ ఎస్. ఎస్.)

హిందీ నేర్చిన కేంద్రోద్యోగులు

ఇప్పటికి 22 వేలున్నారట

న్యూఢిల్లీ, జూన్ 19

న్యూఢిల్లీలోను యితరప్రాంతాలప్రభుత్వం ఏర్పాటుచేసిన హిందీ తరగతుల్లో చదివి హిందీ నేర్చుకున్న కేంద్రప్రభుత్వోద్యోగుల సంఖ్య 22 వేలకు పెరిగింది, 1955 అక్టోబరులో యీ సంఖ్య 2500 ఉండేది. 1952 లో మొదట యీ పథకాన్ని విద్యాశాఖ ప్రారంభిస్తే 1955 సెప్టెంబరులో హోం శాఖ చేపట్టింది.

1958 అంతానికి 50 వేల మందికైనా యీ పథకంద్వారా హిందీ నేర్పాలని తలపెట్టబడింది. 1961-62 నాటికి ఈ సంఖ్య మూడు లక్షలు కాగలదట.

కేంద్రానుమతికి భూ సంస్కరణల బిల్లు

ఈ మధ్యనే పంపబడినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాదు, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల బిల్లు ముసాయిదాను రాష్ట్రప్రభుత్వం యీ మధ్యనే అనుమతి నిమిత్తం కేంద్రప్రభుత్వానికి పంపిందని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరులకు తెలియజేశారు

ఇదివరకే ప్లానింగ్ కమిషన్ యీ బిల్లులోని అంశాన్ని ఆమోదించిఉంది.

ఈబిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన తర్వాత సెలక్ట్ కమిటీకి నివేదింపబడిన తర్వాత కొన్ని మార్పులకు లోనుకావచ్చునని అయినా ప్రాతిపదిక సూత్రాలు మాత్రం మారబోవని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

భూసంస్కరణలపై తనమంత్రివర్గ సభ్యుడొకరు విమర్శించిన అంశాన్ని ఒక విలేఖరి ఆయన దృష్టికి తేగా "ఆయన సరిగా అర్థం చేసుకోలేదు. "అంతే అని శ్రీసంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రతిమంత్రికట్టుబడి ఉండవలసిందేనని ప్రత్యేకంగా వ్యక్తిగతాభిప్రాయాలు ఎలా ఉన్నా యీక్రమశిక్షణ తప్పదనీ ముఖ్యమంత్రి అన్నారు.

భూసంస్కరణల వ్యవహారములో తనకూ శ్రీ అల్లూరిసత్యనారాయణ రాజుకుఅభిప్రాయభేదాలున్నాయన్న వదంతి అసత్యమని ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్నంలో రేవుసమ్మె

విశాఖపట్నంలో రేవు పనివారలు, వారి పట్ల అధికారులు అనుసరిస్తున్న వైఖరిని నేడు ముఖ్యమంత్రి అభినందించారు. విశాఖపట్నంలో రేవు పనివారల సమ్మెపరిస్థితి శాంతియుతంగా జరుగుతున్నది.

ఐ. ఎన్. టి. యు. సి. నాయకత్వాన గల కార్మికులు విశాఖపట్నం రేవులో పని యథాప్రకారం సాగిస్తున్నందుకాయన ప్రశంసించారు. సమ్మె దారులు హింసా ప్రయత్నాలకు దిగనంత కాలం ఏమీ కల్లోలం ఏర్పడదని ఆయన అన్నారు. సమ్మెదారులు సమ్మె చేయవలసిందిగా ఇతరులలో ప్రచారం చేయడానికెవ్వరూ ఆటంకం కల్పించడం లేదనీ విశ్వాసపాత్రులైన కార్మికులపై వారు దౌర్జన్యంచేస్తే మాత్రం గొడవ కాగలదని ఆయన తెలిపారు.

విశాఖపట్నంలో 2000 కార్మికులు సమ్మె చేస్తున్నారు. మరో 2200మంది స్టైవెడోర్లు ప్రైవేటు కార్మికులు సరుకుల ఎగుమతి దిగుమతుల్ని నిర్వహిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసులో గ్రూపు విభేదాలు

పరిశీలనకు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి సాదిక్ అలీ రాక: ముఖ్యమంత్రి, అల్లూరితో చర్చలు

హైద్రాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోని కలతలు, డా॥ చెన్నారెడ్డి ప్రభృత భిన్నవాదులు సి. సి. సి. కార్యవర్గ సభ్యత్వంనుండి రాజీనామా ఇచ్చిన తరువాత ఏర్పడిన పరిస్థితి పరిశీలన నిమిత్తం అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడిక్కడికి వచ్చారు.

ఈలోగా తమ రాజీనామాలను ఉపసంహరించుకొని సంస్థ సక్రమంగా పనిచేయడానికి పూర్తిగా సహకరించవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు భిన్నవాదుల్ని కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ సాదిక్ అలీ ఇక్కడఉండేరెండు రోజులలో కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్య కలతలు పెరగడానికిగల కారణాలను పరిశీలించవచ్చును. ఆయన నేడు ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డిని కలుసుకొనిమాట్లాడారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డికూడ వర్గాలలో పాల్గొన్నారు. బహుశా వారు ఎగువ సభ ఎన్నికల్ని గురించి చర్చించి ఉంటారని భావించబడుతున్నది.

అధిష్ఠాన వర్గం యిటీవలి పరిణామాలపట్ల చాలా ఆందోళనను వ్యక్తపరిచినది. పి.సి.సి. మరియు శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గాలకు యిచ్చిన రాజీనామాలను ఉపసంహరించుకోవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు భిన్నవాదుల్ని కోరారు.

సాదిక్ అలీ జూన్ 21 న బెంగుళూరుకు బయలుదేరివెళ్ళి అక్కడి నుండి కేరళకు వెడుతారు.

శ్రీసాదిక్ అలీ నేడు పి. సి. సి. అధ్యక్షునితో సహా వెళ్ళి ఎగ్రర్డ్డుతయ అసువత్రిలో ఉన్న కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజును కలిసి మాట్లాడారు.

శ్రీ అలీకి బేగంపేట విమానాశ్రయంలో శ్రీ పిడతల రంగారెడ్డి, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, శ్రీ కె ఎస్. నారాయణ ఎం.ఎల్.ఏ. ప్రభృత ఉభయ నగరాల కాంగ్రెసువాదులు స్వాగతమిచ్చారు. (యు.పి ఐ.)

హైదాబాద్‌కు రాష్ట్రపతి ప్రయాణం

పూనా, జూన్ 19: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిక్కడ మూడురోజులున్న తరువాత నేటి రాత్రి మద్రాసు మెయిల్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు ఆయన రేపు సాయింత్రం 8-15 కు సికింద్రాబాద్ స్టేషన్ చేరుతారు.

శ్రీ వినయరంజన్ సేను

కెనడా రాజధానికి రాక

ఒట్టావా, జూన్ 19

సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ వినయరంజన్ సేన వాషింగ్టన్ నుండి ఇక్కడికి వారం రోజుల మకాంకై వచ్చారు. శ్రీ సేన్‌కు కెనడా ప్రధాని జాన్ డిఫన్‌బేకర్ స్వాగతం చెప్పాడు. వీరు వాణిజ్యం మత్స్య పరిశ్రమమంత్రులు ఉన్న శాఖాధికారులతో సంప్రదింపులు జరిపారు.

పట్టపగలు ఉరితీత

సిద్దిపేట, జూన్ 19

పొన్నాల గ్రామంలో పట్టపగలు ఒంటిగంటకు మున్నూరు రాజయ్య అనే ఒక యువకుని ఎవరో చంపి ఉరివేసినారు. పోలీసులు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుల శక్తి సామర్థ్యాలను ద్విగుణీకృతంచేయాలి

పనివారల సౌకర్యాల అభివృద్ధితో బాటు యిదీ అవసరమని డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

విశాఖపట్నం, జూన్ 19

విశాఖపట్నంలోని కిర్లంపూడి షుగర్ మిల్సు మేనేజిమెంటు వారు 12వ తేదీ మధ్యాహ్నం రెండుగంటలకు భారత ప్రభుత్వ ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్ రాక సందర్భంలో అల్పాహార విందుచేశారు. రిక్రియేషన్ క్లబ్‌లో జరిగిన విందులో షుగర్ కేన్ గ్రోయర్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండల్ రావు, వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. భావనారాశి, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. చలపతిరావు, మిల్సు ఉన్నతాధికార్లు, యమ్. యన్. మాధుర్, పి. వి. సుబ్బారావు, డి. మాధవరావు, లక్కరాజు విశ్వేశ్వర్రావు, సజ్జన్ సింగ్, గాంధా స్థానిక శాసన సభ్యులు శ్రీ వి. గోపాలకృష్ణ, కృష్ణబాబు, వగైరా అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు. ఫలాహారానంతరం శ్రీ రాధాకృష్ణన్, అధికారోత్పత్తి, కార్మిక యజమాని సత్సంబంధాల గూర్చి ప్రతినిధులతో ముచ్చటించారు. చర్చల సందర్భంలో హక్కుల సముపార్జనతోపాటు, బాధ్యతా నిర్వర్తనకూడా మేళవింపబడాలని, అరాజకచర్యలు, ఆత్మ విధ్వంసానికే ఉపయుక్తమవుతాయనికార్మిక ప్రతినిధులు వ్యక్తం చేశారు. శ్రీ రాధాకృష్ణన్ పనివారల సౌకర్యములను వృద్ధిచేయుటతో శక్తి సామర్థ్యాలను కూడ ద్విగుణీకృతం చేయాలన్నారు. షుగర్ మిల్సు జనరల్ మేనేజరు శ్రీ యం. అనంత నారాయణ్ అతిథులకు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ప్రాచ్య విద్యా సెకండరీ పాఠశాలల సిలబస్ వివరణ

హైదరాబాద్, జూన్ 19

ప్రాచ్య విద్యా సెకండరీ పాఠశాలల విద్యార్థులు కళాశాలలో లెక్కలు, సైన్సు గ్రూపులు కూడా తీసుకోటానికి వీలుగా, ఆ పాఠశాలల సిలబస్ సవరించే విషయం కొంత కాలంగా ప్రభుత్వ పరిశీలనలో వుంది. 21-9-58 న సిలబస్ సవరణను గురించీ, యీపాఠశాలలకు సంబంధించిన యితర విషయాలను గురించీ చర్చించుటకై గుంటూరులో జరిగిన సమావేశంలో కొన్ని నిర్ణయాలు సేకరించబడినవి. దీనికి అనుగుణంగా ఈ పాఠశాలల సిలబస్‌ను సవరించే విషయము పరిశీలించటానికి ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం వారు సంస్కృతానికి సిలబస్ తయారు చేశారు.

మామూలు యస్.యస్.యల్.సి. కోర్సులో హిందీ నిర్బంధ పాఠ్యాంశంగా చేయబడుతున్నందున ప్రాచ్య విద్యా పాఠశాలల సిలబస్‌లో హిందీ అభ్యాసానికికూడా వీలు కల్పించాలని ప్రభుత్వం అభిప్రాయపడింది. అందువల్ల ప్రాచ్య విద్యా సంస్కృత ఉన్నత పాఠశాల సిలబస్ దిగువ విధముగా సవరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

సంస్కృతం 15 పీరియడ్లు, ఆంగ్లం 6 పీరియడ్లు, ప్రాంతీయ భాష 4 పీరియడ్లు. దిగువ పేర్కొన్న మూడింటలో రెండు ఐచ్ఛిక విషయాలు 10 పీరియడ్లు. 1. కాంపోజిట్ లేకసాధారణ లెక్కలు, 2. సాధారణ శాస్త్రము, 3. సోషల్ స్టడీస్. హిందీ 2 పీరియడ్లు వ్యాయామశిక్షణ 2 పీరియడ్లు, మొత్తం 39 పీరియడ్లు.

సంస్కృతానికి సంఘంవారిచే ఆమోదించబడిన సిలబస్ అనుసరించబడుతుంది. ఐచ్ఛిక విషయాలు, ఆంగ్లముల సిలబస్ మామూలు యస్.యస్.యల్.సి. సిలబస్ లాగానే వుంటుంది. ప్రాంతీయ భాష సిలబస్ యస్.యస్.యల్.సి. విధానంలోని ప్రాంతీయభాష 1 వ భాషానికి గల సిలబస్‌లాగా వుంటుంది.

యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశము లభించుటకై పైన పేర్కొన్న మూడు ఐచ్ఛిక విషయాలలో రెండింటిని ఎన్నుకొన్నప్పటికీ ఒక దానిలో విద్యార్థి ఉత్తీర్ణుడైతే చాలు.

సంస్కృతంలో విద్య గరపుతున్న ప్రాచ్య విద్యా పాఠశాలలన్నీ సంస్కృత సంస్థలని అంటే ప్రాథమిక సంస్కృత పాఠశాల, సెకండరీ సంస్కృత పాఠశాల, సంస్కృత కళాశాల వ్యవహరించబడుతవి. ప్రభుత్వ సహాయం పొందని సంస్కృత పాఠశాలలో పైతరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులుగా అనుకూలంగా వుండేటందుకై సంస్కృతంలో ప్రవేశ పరీక్ష కొనసాగించబడుతుంది. 1958-59 విద్యా సంవత్సరం నుండి యీ సవరించబడిన సిలబస్ అమల్లోకి వస్తుంది.

...కాల వడ్లగింజల సమన్వయ పథకం

హైదరాబాద్, జూన్ 19

పిరిక్యులేరియా అను నిరోధించగల వడ్లగింజల రకాలలో వివిధ కాలపరిమితులలో పండు పంటలను తయారు చేయుటకై 1958 నుండి బుచ్చిరెడ్డిపాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం పరిశోధనలు జరుగుతున్నవి. యీ విభాగానికి పోయినదాకా యిచ్చిన మంజూరు 31-3-57 తో అంతమైనది. ఆ నాటివరకు పథకం కొనసాగుటకు అనుమతించే సందర్భంలో ఆంధ్రలోని వరి ధాన్యాల రకాల పరిశోధనల పథకాలు చాలా వున్నవని, వీటినన్నిటిని సమన్వయపరచి అన్ని అవసరాలకు తగినట్లుగా ఒక సమన్వయ పథకాన్ని తయారు చేసుకోవడం అవసరమని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ సూచించింది. ఆ విధంగా ఒక సమన్వయ పథకం తయారు చేయబడింది. 1-4-57 నుండి 5 సంవత్సరాలకు రు. 48,740 ల ఖర్చుతో యీ సమన్వయ పథకాన్ని పరిశోధన సంస్థ ఆమోదించింది. పరిశోధనవారు ఇచ్చిన 48,740 రూ. ల గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించింది. సమన్వయ పథకానికి 1,09,722 రూ. ల ఖర్చు మంజూరు చేసింది. 31-8-1957 తరువాత కూడ అంతకుముందు పథకం కొనసాగించబడి సమన్వయ పథకంలో విలీనం చేయబడుతుంది.

...ర్థిని టెక్నికల్ స్కూల్ (బైలరింగ్)

ప్రభుత్వపరీక్షలకొరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడును. ప్రవేశానికు కనీసయోగ్యత 5- తరగతి. ఇష్టపడేవారు మరియు స్త్రీలకు ప్రవేశముగలదు

సంప్రదించండి

హెడ్ మాస్టర్.

విళంబి సం॥ ఆషాఢ శు॥ తదియ
వ. 11-19 పుష్యమి రా. 9-8
ఉ. శే. వ 6-58 వరకు.
(శాలివాహన శకము: 80-8-1880)
1958 జూన్ 20 శుక్రవారము.

నా పని పాకీ పని

కారాగారవిముక్తి కాగానే వర్ధావద్ద సురగాం అనే గ్రామంలో పారిశుద్ధ్యంకోసం కృషి ఆరంభించాను. పాకీపనిని సక్రమంగా యథావిధిగా చేసేవాడను. గాంధీజీ సజీవముగావుంటే ఆ పనినే చేస్తూపోయేవాడను. కాని ఆయన కాలధర్మం చెందిన తర్వాత సర్వోదయభావం వాసన అంతరించిపోతున్న అవాంతరం కనిపించేసరికి నేను రంగములోకి దూకినాను.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280

1958 జూన్ 20
శుక్రవారము

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి నియామకము జరిగినది. ఈ నియామకముతో పాటు మరి యిద్దరు న్యాయమూర్తులు కూడ నియమించబడినారు. ఈ ముగ్గురి ప్రమాణస్వీకారము జరిగినది. ఈ నియామకాల ఫలితముగా హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పదునైదువరకు పెరిగినది. ఆంధ్ర ప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రానికి పదునైదుమంది న్యాయమూర్తులు ఉండుట అనివార్యమగుచున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యాజ్యాలసంఖ్యగూడ ఇతర రాష్ట్రాలకన్న కొంచెము యెక్కువయని చెప్పవచ్చును. ఈ దృష్ట్యాగూడ యీ సంఖ్య అవసరమగుచున్నది.

నూతన న్యాయమూర్తుల ప్రమాణస్వీకార సందర్భమున ప్రధాన న్యాయమూర్తి గారు చేసిన ప్రసంగములో ప్రజాస్వామికము సక్రమముగా పనిచేయుట కొరకు న్యాయపరిపాలన పటిష్ఠముగా జరుగవలెనని చెప్పియున్నారు. ప్రజాస్వామికమునకు అవసరమైన ముఖ్యాంగములలో సక్రమ న్యాయపరిపాలన అత్యంత ప్రధానమైనది. న్యాయపరిపాలనలో లోపము కలిగినచో ప్రజాస్వామికముయొక్క అస్తిత్వమునకే హాని కలుగగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ప్రధాన న్యాయమూర్తిగారు తమ ప్రసంగములో హైకోర్టులోనికేసుల సంఖ్యను గూర్చి ప్రస్తావించి యున్నారు. చాల కేసులు పరిష్కారముకాక నిలిచియున్నవనియు, ఇది కొంత ఆందోళనకు కారణమగుచున్నదనియు ప్రధాన న్యాయమూర్తిగారు తెలిపియున్నారు. ఈ కేసులు చాలకాలమునుండి పరిష్కారముకాక నిలిచియుండుటకు ముఖ్యకారణము హైకోర్టు న్యాయమూర్తులసంఖ్య అవసరానికి తగినంతగా లేకపోవుటయేనని తెలియుచున్నది. ప్రస్తుతము యీ సంఖ్య పెంచబడినది కావున ఇకముందు హైకోర్టులో కేసుల పరిష్కారము శీఘ్రముగా జరుగగలదని ఆశించుచున్నాము. నిష్ప్రతిపాతముగా న్యాయ పరిపాలన గావించుటతోపాటు సత్వరముగా కేసులను పరిష్కరించుట గూడ మిక్కిలిఅవసరము. కేసుల పరిష్కారములో జరుగు ఆలస్యముయొక్క ఫలితము కొన్ని సందర్భాలలో న్యాయ నిరాకరణతో సమానముకాగల ప్రమాదము కలదు. అందుచేత సత్వర పరిష్కారమువిషయమై ప్రత్యేక శ్రద్ధ వహించుట మిక్కిలి అవసరము.

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతమందలి కొన్ని జిల్లాలలో ఇటీవలివరకు న్యాయపరిపాలన విడిగాలేకుండెను. ఆంధ్ర ప్రదేశ్ యేర్పాటు అయిన తరువాత క్రమక్రమముగా న్యాయ పరిపాలన కార్యనిర్వాహకశాఖ నుంచి వేరుచేయుట జరిగినది. ప్రస్తుతము అన్నిజిల్లాలలో యీ రెండుశాఖలు విడివిడిగా పనిజేయుచున్నవి. సమర్థవంతమైన న్యాయ పరిపాలనకు న్యాయ శాఖ మరియు కార్యనిర్వాహక శాఖ వేరుగానుండుట చాల అవసరము. పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో అనేక సంవత్సరాలనుండి యీ రెండుశాఖలు విడివిడిగా పనిజేయు సదాచారము పాటింపబడుచుండెను. ఈ సదాచారముప్రస్తుతము ఆంధ్ర ప్రదేశ్ అంతటిలోను అమలుచేయబడినది. దిఇమిక్కిలిముదావహము. ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము మన దేశములో ఉత్తమ స్థానము నలంకరించి, ఇతర రాష్ట్రాల న్యాయస్థానాలకు మార్గదర్శకము కాగలదని ఆశించుచున్నాము.

ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యే తెలంగాణ ప్రయివేటు కాలేజీలు

క్రమంగా వీలువెంబడి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 19

తెలంగాణాలో హైదరాబాద్ విభజనకు ముందు ఉత్సాహంతో స్థాపించబడిన అనేక ప్రయివేటుకాలేజీలు సరైన ధన సంపత్తి, పరికర సంపత్తిలేక చాల ఇబ్బందికరంగా నిర్వహింపబడుతున్నాయనీ, ఇలా ఆర్థిక లోపంవల్ల బాధపడుతున్న కొన్ని కాలేజీల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

తెలంగాణాలో అనేక కాలేజీలకు ప్రజలనుండి విరాళాలు వాగ్దానం చేయబడ్డాయి. కాని ఆ విరాళాలు అనుకున్నట్లు వసూలు కాలేదుకూడా అని ఆయన ప్రస్తావించారు.

కాలేజీల నన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపించాలంటే చాలా ధనం అవసరం కాబట్టి అన్నింటిని కాకపోయినా పరిస్థితులనుబట్టి అవసరమైన కొన్ని కాలేజీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి తర్వాత ఒకటిగా ప్రభుత్వం యీ ప్రయివేటు కాలేజీల్ని చేపట్టుతుందట. ఈలోగా ప్రజలు ఆ కాలేజీల నిర్వహణకు అవసరమయ్యే విరాళాలు ఇవ్వవలసిందిగా కూడా విజ్ఞప్తి చేయబడుతుందని ఆయన అన్నారు.

వరంగల్ ఇంజనీరింగు కాలేజి

వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజిని కేంద్రం ఏర్పాటు చేస్తుందనీ విజయవాడ - హైదరాబాదు మార్గంలో ప్రధాన స్థానం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వరంగల్ నగరాన్ని సిఫారసు చేసిందనీ, ఎప్పుడు యీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటవుతుందో తాను చెప్పజాలననీ నేడు ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

తిరుపతి ఇంజనీరింగు కాలేజి

తిరుపతిలో ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటును గురించి కూడా ఆయన ప్రస్తావించి యిందుకు తిరుపతి దేవస్థానం మూడోవంతు ఖర్చు భరిస్తుందనీ ఇది రికరింగు ఖర్చుగానో లేక మూలధనం ఖర్చుగానో స్పష్టపడలేదనీ మూల ధనం ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం మూడోవంతు భరిస్తుందనీ ఈ వివరాలన్నీ స్థిరపరుపబడినతర్వాత కాలేజి నిర్మాణం ప్రారంభింపబడుతుందనీ దేవస్థానం సాయంతో యీ ఇంజనీరింగు కాలేజిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు నిర్వహిస్తారనీ వివరించారు.

తెలంగాణ విద్యాసంస్థలు

తెలంగాణ ప్రాంతంలో అధిక సంఖ్యలో పాఠశాలలు, కాలేజీలు స్థాపించడానికి ప్రయివేటు పెట్టుబడులు లోపంగా ఉన్నాయంటూ ముఖ్యమంత్రియీప్రాంతాన్ని ఏజన్సీ ప్రాంతం- రాయలసీమ ప్రాంతాలతో పోల్చారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదవాళ్లే ఉండి ఉండవచ్చుగాని, ఒక్కరైనా ఉదారుడైన ధనికుడు ముందుకువచ్చి విరాళంఇవ్వడంలేదుకదా అని ఆయన అన్నారు. ఆంధ్ర ప్రాంతంలో ప్రతి జిల్లాకు ఒక కళాశాల, ప్రతి తాలూకాకు ఒక హైస్కూలు ఉండాలని నిర్ధారించుకోబడింది. కాని నిజానికి చూస్తే ప్రతి జిల్లాలోను అనేక కళాశాలలు, అలాగే తాలూకాకు మూడు నాలుగు హైస్కూళ్ళు కూడా ఏర్పడ్డాయని ఆయన అన్నారు. కాని తెలంగాణాలో పరిస్థితి అలాలేదు. ఎయిడెడ్ సంస్థల్ని ప్రభుత్వం చేపట్టడమనే ప్రతిపాదనను ముఖ్య మంత్రి తాను ఒప్పుకోజాలనన్నారు, ఎయిడెడ్ విద్యాసంస్థల్ని ప్రభుత్వమే చేపట్టితే అనేక రకాల అదనపు ఖర్చువల్ల కొన్ని లక్షలు అధికంగా వ్యయం చేయవలసి వస్తుందని ముఖ్య మంత్రి అన్నారు. అయినా ప్రభుత్వం తన బాధ్యతల్ని తాను విస్మరించి లేదా నిర్లక్ష్యపరచి ప్రవర్తించజాలదని కూడా ఆయన అన్నారు.

నాగార్జున కళాశాల

నల్గొండలోని నాగార్జున కళాశాల పరిస్థితిని గురించి ఒకరు వివరించగా ప్రభుత్వానికి చేతనైనంత వరకు సాయపడడానికి అభ్యంతరం ఉండదని ముఖ్యమంత్రి చెప్పారు. నల్గొండ ప్రజలు యీ కాలేజి స్థాపనకు కావించిన ఉదార విరాళాలను ప్రశంసిస్తూ ఆయన ఇకముందు కూడా విద్యాభివృద్ధికోసం ప్రజా సహాయం ఇలాగే లభించగలదని ఆశించారు.

ఇక పాలిటెక్నిక్‌ల స్థాపనను గురించి ప్రస్తావించి ముఖ్యమంత్రి ఆర్థికపు ఇబ్బందులకులోను కానంత వరకు ప్రభుత్వం ఆర్థికస్తోమత ముఖ్యంగా గమనించుకుంటూ వాటిని ప్రోత్సహిస్తుందని తెలిపారు.

కాంగ్రెసు వ్యవహారాలు

రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాన్ని గురించి కూడా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తన విలేఖరుల గోష్ఠిలో నేడు పేర్కొంటూ ఎంతైనా క్రమ వ్యతిరేక ప్రవర్తనను సహించేది లేదన్నారు. ఈ వ్యవహారాలను పరిశీలించేందుకు శ్రీ దేవకీనందన నారాయణ వచ్చిన విషయం, నేడు కాంగ్రెసు కార్యదర్శి సాదిఖలీ రానున్న విషయం ఆయన ప్రస్తావించారు. క్రమశిక్షణలేని సమూహంకన్న క్రమశిక్షణ కల్గిన కొద్ది మందైనా సరే చాలునని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు హైకమాండువారు పి.సి.సి. కార్యవర్గము కాంగ్రెసు శాసన సభా పార్టీ కార్యవర్గాలనుండి రాజీనామా చేసిన భిన్న వాదులకు రాజీనామా ఉపసంహరించుకోవలసిందిగా ఆదేశమిచ్చినట్లు వెల్వడిన వార్తలు గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి యీ సమస్యను హైకమాండు పైమెట్టుల్లో పరిష్కరించదలుస్తున్నదనీ స్వయంగా తనకేమీ తెలియదనీ హైకమాండుకు పంపిన భిన్నవాదుల రాజీనామా ప్రతి ఒకటి తనకూ చేరింది. తప్ప తనకింకేమీ తెలియదనీ పేర్కొన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పూర్తిగా కోలుకున్నట్లు శ్రీ సంజీవ రెడ్డి నేడు చెప్పారు.

హిందూపూర్ పంచదార మిల్లు

హిందుపూర్‌లోసహకార చక్కెర మిల్లు ఏర్పాటునకై వాటాలు కొనడానికి ప్రజలు ప్రోత్సాహకరమైన ప్రగతిని చూపడంలేదు కాబట్టి ప్రస్తుతానికి ప్రభుత్వం ఆ మిల్లు స్థాపన విషయాన్ని వదిలివేసిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికి వాటా ధనంగా వసూలైన ముత్తాన్ని తిరిగి వాళ్ళ వాళ్ళకు ఇచ్చివేస్తున్నారు. కాని పాలకొల్లు, ఆముదాల వలస, చోడవరం, చిత్తూరులలోసహకార చక్కెర మిల్లుల ఏర్పాటు మాత్రం సంభవించగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో ఇంతవరకూ వర్షాలు పడనందున బావుల క్రింద కాలువల క్రింద సాగవుతున్న భూముల్లో పంటలు కొంత దెబ్బతిన్నాయనీ అంత మాత్రాన రాష్ట్రాభావ పరిస్థితిలో మార్పు మాత్రం రాబోదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి యీ నెల 29 న సిర్పూరు వెళ్తున్నారు.

డా॥ సుదర్శనం నాయుడు స్థానే రాష్ట్ర ప్రజారోగ్యశాఖ డైరెక్టరుగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డా॥ సి. ఆర్. నాయుడును ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జరిగాయనీ డా॥ సుదర్శనం నాయుడు గాంధీ మెడికల్ కాలేజి ప్రొఫెసర్‌గా ఉంటూ డైరెక్టరుగా కూడా ఉంటారని వెల్వడిన వార్తను తీవ్రంగా ఖండించారు.

(ఎ. ఎస్. ఎస్)

ఎగువ సభకు స్వతంత్రులను ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎం-ఎల్-ఏలు

క్రమశిక్షణ చర్యగైకొనబడుతుందని శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, జూన్ 19

రాష్ట్ర ఎగువసభకు స్వతంత్ర అభ్యర్థులను ప్రతిపాదించిన కాంగ్రెసు శాసన సభ్యులపై క్రమశిక్షణ చర్య గైకొనబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

కొందరు కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు నల్గురు స్వతంత్ర అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించారని తెలుస్తున్నది.

ఎన్నికలలో కొన్ని స్థానాలు కాంగ్రెసుకు రాకపోతే పోనీగాని క్రమశిక్షణను మాత్రం సహించేదిలేదు అని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

అసెంబ్లీ నియోజక వర్గంనుండి ఎగువ సభకుగల 31 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు తమకు కేటాయింపైన 21 సీట్లనూ పూర్తిగా గెల్చుకోగలరన్న విశ్వాసాన్ని ముఖ్యమంత్రి నేడు వెల్లడించారు.

ఇరువురి మరణం

టూరింగు కారు ప్రమాదమువలన

శంకరంపేట, జూన్ 19

తాలూకా అందోలుకు చెందిన శంకరంపేట గ్రామమున బస్సుస్టాండు పెద్ద రోడ్డుప్రక్కనగల చీలపల్లి నారాయణ హోటల్ ముందు 16-6-1958 రాత్రి 5 గురువ్యక్తులు పడుకొని గాఢనిద్రలోనున్న సమయమున మధ్యరాత్రి ఒకటూరింగుకారు వీరిపైకివచ్చినందున ఇద్దరు వ్యక్తులు మరణించినారు, తక్కిన ముగ్గురికి గాయములు తగిలినవి. చనిపోయిన యిరువురిలో ఒకతను వెంకాగౌడు కూచనపల్లి రెండవతను మల్లాగౌడు ముత్తాయపల్లి యని తెలియుచున్నది.

గాయపడినవారిలో గడ్డం మల్లగొండ మాన్‌గిరి మల్లగొండ యను పేరుగల వారిద్దరు జలాల్‌పురమునకు చెందినవారని మిగిలిన ఇంకొక వ్యక్తి పోచాగౌడు భూతపురం నివాసియని తెలియుచున్నది.

లేఖలు

విద్యా శాఖలో తబాదిలాలు

ఆర్యా!

విద్యా శాఖ మొదటి తరగతి ఉద్యోగులలో యిటీవల జరిగిన మూకుమ్మడి బదిలీలు రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోరే వారందరికి తీవ్ర నిరుత్సాహం కలిగించినవి. పరిపాలనా సౌకర్యం దృష్ట్యా యీ బదిలీలు జరిగినట్లు చెప్పబడుతున్నా, విద్యా శాఖ డైరెక్టరుగారితో సంప్రదింపులు లేకనే జరిగినట్లు తెలుస్తూన్నది. దైనందిన పరిపాలనలో ఎంతో పొదుపు చేస్తూన్నట్లు ప్రచారం జరుగుతూన్న సమయంలో యిట్టి బదిలీలు జరగడం హాస్యాస్పదం. ఈ బదిలీలవల్ల ఎంతో ధనం ట్రావెలింగు మొదలైన ఎలవెన్సు క్రింద ప్రభుత్వం చెల్లించవలసి వస్తున్నది.

ఆంధ్ర-తెలంగాణాప్రాంతాల ప్రజలలో భావైక్యతకోసం ఎంతో కృషి జరుగవలసిన యీ సమయంలో శ్రీ యల్. బుల్లెయ్యగారివంటి సమర్థుడైన ఉద్యోగిని బదిలీచేయడం మిక్కిలి అవాంఛనీయం. ఉత్తమ సంస్కృతి, చిత్తశుద్ధి, ఆసమానమైన తెలివితేటలు, న్యాయ దృష్టి యీ గుణములవల్ల శ్రీ బుల్లెయ్యగారు రెండు ప్రాంతముల ప్రజల విశ్వాసాన్ని, మెప్పును పొందినవారు. ఇప్పుడీ ఆకస్మిక మార్పులకు కారణమేమిటో బోధపడదు. ఈ మార్పులవల్ల దైనందిన పరిపాలనలో ఎన్నో కలతలు, అసౌకర్యాలుకలిగే అవకాశాలున్నవి.

ఇదిగాక త్వరలో రిటైరు కానున్న ఉద్యోగులకు కూడ యీ ఆకస్మిక మార్పులు వర్తించునని తెలుస్తున్నది. ఉద్యోగ కాలం పూర్తి కానున్న చరమ దశలో యిట్టి బదిలీలవల్ల జరిగే ప్రత్యేక ఉపయోగమేమీ లేకపోగా, ఉద్యోగులకు మాత్రం మితిలేని వ్యక్తిగత అసౌకర్యం, బాధ కలుగడం మాత్రం జరుగుతూంది. ఎంతో కాలం నుంచి విశ్వాసంగా ప్రభుత్వోద్యోగాలు చేస్తున్న ఉద్యోగులపట్ల ప్రజాప్రభుత్వం చూపే అభిమానం, మెప్పుకు యీ ఆకస్మిక బదిలీలు చేయడమే మార్గాంతరమా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వమనేది ఒక పవిత్రమైన సంస్థ, ఒక్కొక్క శాఖకు పెద్దఅయిన అధికారి చాల బాధ్యతలను నిర్వహింపవలసి వుంటుంది. ఒక్కొక్క శాఖలోని దైనందిన పరిపాలనలో అసౌకర్యాలు కలిగించే మార్పులను అయా శాఖల నిర్వహణాధికారులతో సంప్రదించనిదే జరుపడం, పైగా యీ మార్పులు పరిపాలనా సౌకర్యంకోసమని చెప్పడం ప్రజా స్వామ్య వ్యవస్థకు అనుగుణం కానేరదు.

క్లుప్తంగా చెప్పవలెనంటే-అధికారం లోవున్న వ్యక్తులలోగల దురాశకు, దురభిమానాలకు యీ మార్పులు చిహ్నాలు. అధికార వికేంద్రీకరణ ద్వారా జరుగవలసిన బాధ్యతల పంపిణీని కొందరు ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోకపోవడంవలననే యీ పరిస్థితి సంభవిస్తున్నది.

ప్రభుత్వం ఇప్పటికైనా సహృదయతతో, సద్బుద్ధితో యీ ఆకస్మిక మార్పులను పూర్తిగా గాని, లేక కనీసం కొంతవరకుగాని రద్దు చేయగలదని ఆశిస్తాను. ఇట్లు

"ఒక విద్యాభిమాని"

విజయవాడ
19-6-58.

కుల తత్వాలను పోషించే విద్యార్థి వసతి గృహాలు

ఆర్యా,

భారత రాజ్యాంగము, కుల, మత, వర్గ విచక్షణా రహితంగా అన్ని వర్గాలవారికి సమాన సదుపాయాలు కలుగజేయుచున్నది. కాని ఆర్థిక, సాంఘిక విద్యారంగములందు వెనుకబడిపోయిన ప్రత్యేక కులాలవారికి నిమ్నజాతులకు, గిరిజనులకు ప్రత్యేక సదుపాయము కలుగజేయుచున్నది. ఇట్టివిధానము కొంత కాలము వరకే రాజ్యాంగరీత్యా పరిమితమైయుండును. ఇట్టివిధానమును వ్యతిరేకించుట నా అభిప్రాయము కాదు. నేడు ప్రభుత్వ సహాయము పొందేందుకు పట్టణాలందలి వెనుకబడిన కులముల పెద్దలు వారివారి కులానికి ఒక విద్యార్థి వసతి గృహమును స్థాపించుకొనుచున్నారు. మరో వైపుకులతత్వాలను రూపుమాపడమే మా ఆశయమని ప్రతి నాయకుడు చాటుతువున్నాడు. వైవిధానము ద్వారా వీరి ఆశయము ఎన్నడు నెరవేరగలదో అనూహ్యంగా ఉన్నది.

ఇంతవరకు ప్రభుత్వముచే వెనుకబడినకులాలుగా పరిగణించబడని కులాలవారు తమను గుర్తించి సహాయము చేయుమని మహజరు ద్వారా గగ్గోలు పెట్టుచున్నారు. చూడబోతే అన్ని కులాలవారు గూడా తాము మాత్రమే వెనుకపడ్డామని చెప్పుకొనుచున్నారు. వీరి ఆశయము పసలమవడమటుంచి కుల, మత, తత్వాలు పెచ్చుపెరిగే ప్రమాదము మిక్కుటముగా కలదు. వాస్తవికముగ ప్రభుత్వమేకులతత్వములను నాశనమొనర్చదలచినచో అధికముగా వెనుకబడిన వారికే సహాయమొనర్చుట ఉచితము. ఆవిధముగా కానిచో ప్రభుత్వము గుర్తించిన కులాలవారికి వెనుకబడిన తరగతులనే పేరుతో విద్యార్థులకు మాత్రమే సహాయము చేయవలెను.

ప్రభుత్వమువారు ఈ విషయమును గమనించి విశ్వకర్మ, వీరశైవ, లింగాయతు, గంగపుత్ర, వాల్మీకిలాంటి విద్యార్థి వసతి గృహములకు సహాయమొనర్చే విధానము కులతత్వాలను ఎంతవరకు రూపు మాపగలదో పరిశీలించవలెను.

భువనగిరి
19-6-58

భవదీయ
రావి, కృష్ణారెడ్డి.

బొంబాయినగర పారిశుద్ధ్యం

ప్రజలే ముందుకువచ్చి చెత్తచెదారాన్ని తీసివేయాలని శ్రీ పాటిల్ సలహా

బొంబాయి, జూన్ 19

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ పనివారలు 25 వేల మంది గడచిన ఆరు రోజులట్టి సమ్మెచేస్తుండటం వల్ల వీధులలో పేరుకొన్న చెత్తచెదారములను నగర ప్రజలు మూడున్నర మిలియన్‌ల మంది తమకు తామై ముందుకువచ్చి శుభ్రం చేసుకోవాలని కేంద్ర రవాణా మంత్రి యస్. కె. పాటిల్ నిన్న సలహా ఇచ్చారు.

ఈ సమ్మె న్యాయసమ్మతమైనదా? అని తర్కించవలసిన పని లేదు. మనలో అతిగా మాట్లాడటం పని తక్కువగా చేసే స్వభావం కలదు. అట్టి అలవాటును మానుకొని పనిని ఎక్కువచేసి మితంగా మాట్లాడే అలవాటును పెంపొందించుకొనాలి అని అన్నారు వీరు.

ఆర్.టి.సి. మేనేజిమెంటులో కార్మికులకు ప్రాధాన్యం

ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్సుపోర్టు యూనియన్ అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 19

రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ మేనేజిమెంటులో కార్మికులకు ప్రాతినిధ్యాన్ని యివ్వాలని ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక సమావేశంలో అభ్యర్థించబడినది. ఈ విధంగా పరిశ్రమ సక్రమంగా నిర్వహింపబడటం యజమానులు కార్మికుల సంబంధాలు సవ్యంగా ఉండటం సాధ్యంకాగలదని అభిప్రాయపడబడినది.

ఇక్కడ మోటార్లబాడీలతయారు చేసే కర్మాగారాన్ని ఏర్పరచాలని ఈ పరిశ్రమ ఇతర అవసరాలు గూడా స్థానికంగానే తీర్చబడి దీనిని స్వయం సమృద్ధంచేయాలని యూనియన్ కోరినది. ఇందువలన కార్పొరేషన్‌కు అనవసర వ్యయము చాలా తగ్గగలదని సూచించినది. ఈ యూనియన్ ప్రమాదాలలో చిక్కుకొన్న డ్రయివర్లను శిక్షించే విషయమై ప్రస్తుతం అనుసరింపబడుచున్న విధానంపట్ల ఆందోళన వ్యక్తం చేయబడినది. ఇట్టిప్రమాదాల కేసుల విచారణ చేసే కమిటీలో యూనియన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరినది. కండక్టర్‌ల కేసుల విషయంలో గూడా యిదే పద్ధతి అనుసరించాలని అభ్యర్థించబడినది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

హైదరాబాదు, జూన్ 19

గత అయిదు మాసాలనుండి స్థానిక టి.బి. ఆస్పత్రిలో ఆరోగ్యాన్ని పొందుతున్న ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజు జులై నెలాఖరులో ఆస్పత్రినుండి డిస్‌చార్జి చేయబడగలరని తిరిగి వారు తమ పనిలో ప్రవేశించ గలరని తెలుస్తున్నది.

కేదార్‌నాథ్ దేవాలయంలో హరిజన ప్రవేశం

డెహరాడూన్, జూన్ 19

ఈనెల 11వ తేదిన కేదార్‌నాథ్ దేవాలయంలో ఇరువది ఇద్దరు హరిజనులు ప్రవేశించారు.

తొలిరోజు హరిజనుల ప్రవేశాన్ని కొందరు పండాలు నిరోధించినా రెండవ నాడు వీరి దేవాలయ ప్రవేశం ప్రశాంతంగానే జరిగినది. ఇంకా హరిజనులు ఉఖనాథ్‌లోని ఉఖాదేవి మందిరంలో ప్రవేశించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్రంచే మరికొంత ఋణం

న్యూఢిల్లీ, జూన్ 19

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకై భారతప్రభుత్వం మరో రు. 50 లక్షల ఋణాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి మంజూర్ చేసినది.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇంతవరకు పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వానికైతేనేం కేంద్రం రు. 12.7 లక్షల అప్పు ఇచ్చినది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 86 88కోట్లు కావాలి.

ఈసంవత్సరం ఏప్రిల్ ఆఖరువరకు డామ్ పునాది త్రవ్వకాలు పూర్తి అయినవి.

కుడివైపు కాలువగూర్చి సవివరంగా పరిశీలన పూర్తి అయినది. ఎడమవైపు కాలువలో 84 మైళ్ళ మేరకు పరిశీలన పూర్తి అయినది.

నేడు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల.

ఇలవేలుపు

తారాగణం:- నాగేశ్వరరావు, అంజలీదేవి, జమున, సూర్యకాంతం, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్:- యోగానంద్.

సాగర్ టాకీస్

హైద్రాబాదు.

నేడే 2-30 గం॥ గొప్ప విడుదల.
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

వీరప్రతాప్

[తెలుగు]

తారాగణం: శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్- తంగవేలు- రాగిణి- హెలన్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు.

రహత్ మహల్ - ముషీరాబాద్.

మరియు, రాజరాజేశ్వరి- వరంగల్

Trupix నవయుగ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

శుక్రవారం, జూన్ 20

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 కర్ణాటకగాత్రసంగీతం, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30కర్ణాటకసంగీతపాఠం, 8-45సుగమ్‌సంగీత్(భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 12-50 మ-వా, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 చిత్రసీమ (భ), 1-50 తె-వా, 2-00 సుగమ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణసూచన.

4-00 బాలానందం (చిల్డ్రెన్స్‌క్లబ్ నుండి), 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 రెండవ ప్రణాళికలో ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి సూచనలు: భారీ, పరిశ్రమలు ప్రసంగము (విజయవాడనుండిరిలే), 7-40 విరామ సంగీతము (భ), 7-45 హిందీ సాహిత్యమే వివిధ్‌వాద్: ప్రసంగము (హిందీ), 8-00 ఆంగ్లంలో ప్రసంగం, 8-15 సుగమ్ సంగీత్ (భ), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతము (భ), 8-45 గీతావళి (భ), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 భోధయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-రి), 7-00 తె-వా, 7-15 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి, 1-30 శాస్త్రీయ గాత్ర సంగీతం (భ), 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 లోమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రెండవ ప్రణాళికలో ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి సూచనలు: భారీపరిశ్రమలు ప్రసంగము మద్ది సుదర్శనం, 7-40 విరామ వాద్య సంగీతం, 7-50 వార్తాప్రదర్శిని, 8-00 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 సుగమసంగీతము (ఎ.భ), 9-00 ఆం-వా, 9-15 హాస్యవల్లరి- వియ్యాలవారు- రచన: పడిద రామేశ్వరరావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన.

చార్‌కమాన్‌లో షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్ల ఇనస్పెక్టర్ కార్యాలయం

హైద్రాబాద్, జూన్ 19

హైద్రాబాదు నగరంలో మూసీ నదికి దక్షిణ ప్రాంతంలోనూ, బేగం బజారు, పురాణ్ పూల్, సజ్జిమండి ప్రాంతాల్లోనూ గల షాపుల యజమానులకు, సిబ్బందికి అనుకూలంగా వుండేందుకై 1958 జూన్ 1 వ తేదీ నుండి చార్‌కమాన్‌లో షాపుల, ఎస్టాబ్లిష్‌మెంట్ల ఇనస్పెక్టరు కార్యాలయం నెలకొల్పబడింది.

చకోస్లావాకియాలో స్లావాక్ జాతీయులపై కమ్యూనిస్టు ప్రభుత్వ దండయాత్ర

కమ్యూనిస్టు చెకోస్లావాకియా ప్రభుత్వం స్లావాకియాలో "బూర్జువా జాతీయవాదం" పై ధ్వజమెత్తింది. అయితే సైన్యంలో స్లావాక్ "జాతీయవాదులకు" ఒక ముఖ్యమైన విషయంలో అది లొంగవలసి వచ్చింది.

సైన్యంలో అసంతృప్తిని తగ్గించేయత్నంలో, ఇకనుంచి సైన్యంలో ఉభయ భాషలు ప్రవేశ పెట్టబడగలవని ప్రేగ్ ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు చెక్ భాషతో పాటు స్లావాక్ భాష గూడా వినియోగించబడుతుంది. సవరించబడిన- 1949 కమ్యూనిస్టు కాన్‌స్క్రిప్షన్ (నిర్బంధంగా సైన్యంలో చేర్చుకొనే) చట్టంలో సైన్యంలో అధికార భాషగా చెక్ భాషనే వాడాలనే నిర్బంధం ఉన్నది ఇది స్లావాక్‌లకు అసంతృప్తి కారణమైంది.

స్లావాక్ జాతీయ భావాలను అణచటంలో కమ్యూనిస్టులు విఫలం కావటమే ఈ తాజా చర్యకు కారణం అన్న సంగతిని స్లావాక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘపు పత్రిక – బ్రాటిస్లావ్ వార్తాపత్రిక–"ప్రవ్దా" తెలివిగా అంగీకరించింది. సైన్యంలో పృథలున్న సంగతిని కప్పిపుచ్చేటందుకు ప్రయత్నించకుండా జాతిభేదాలు పాటించగూడదంటూ సైన్యంలో కొత్త "ఐక్యత" అవసరమని పిలుపునిచ్చింది. సైన్యంలో ఏక భాషను–అంటే చెక్ భాషను వాడటం ద్వారా ఐక్యత సాధించాలని ఆ పత్రిక ఉద్దేశం.

ఒక దశాబ్దం క్రితం చెకోస్లావాకియాలో కమ్యూనిస్టులు అధికారం హస్తగతం చేసుకున్న నాటినుంచీ స్లావాక్ ప్రాంతం ఒక సమస్యగానే ఉంటున్నది. చెకోస్లావాకియాలో ప్రజాస్వామిక యుగంలో హీనదశ పట్టిన స్లావాక్ జాతీయవాదం సోవియటు యూనియన్‌లో ఆదేశం సంబంధాలు పెట్టుకోవటంతో తిరిగి విజృంభించింది. రెండేళ్ళనాడు మాస్కోలో జరిగిన 20వ పార్టీ కాంగ్రెసులో సోవియటు కమ్యూనిస్టు పార్టీ అధినేత నికితా క్రుశ్చేవ్ సోవియటు వ్యవస్థలో స్టాలిన్ పద్ధతులను తెగనాడిన నాటినుంచీ ఇక్కడ ఈ జాతీయ భావాలు స్పష్టంగా గోచరించినవి.

జాతీయ జీవనంలో ఆర్థిక, సైనిక రంగాలలో ప్రేగ్ ప్రభుత్వం స్లావాకియాలో అనేకకడగండ్లకు గురయింది. స్లావాక్ ఫ్యాక్టరీలలో అలజడులు జరుగుతున్నట్లు వార్తలు ఇంకా వస్తూనే ఉన్నవి.

స్లావాక్ వ్యాపార సంస్థలను చెక్ ప్రాంతానికి అనుబంధంగా అంటగట్టటానికి ప్రేగ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు స్లావాక్ ప్రజలు–కొందరు స్లావాక్ పార్టీ సభ్యులు తీవ్ర అసంతృప్తికి లోనైనట్లు ఈ వార్తలు తెలుపుతున్నవి.

ఈ అసంతృప్తికి మరొక కారణం స్లావాక్ ప్రాంతపు కార్మికులను చెక్ రాష్ట్రాలకు తరలించే ప్రేగ్ ప్రభుత్వ విధానం.

ఇటువంటి కొన్నిసమస్యల్నిగురించి బ్రాటిస్లావ్ "ప్రవ్దా" ఇటీవల ఒక వ్యాసం ప్రకటించింది. ఆ వ్యాసంలో ఇట్లా ఉన్నది:"వైబోదా స్లోవెన్ స్కెస్ట్రోయర్ని కోసిస్ (స్లావాకియా) కర్మాగారంలో ఏర్పడిన వివాదానికి, తత్పర్యవసానంగా కార్మికుల్లో ఏర్పడిన చిలికలకు కారణం ప్రాంతీయాభిమానం. అతగా దా కోసిస్ వాసులకు-ఇతర ప్రాంతాలవారికి మధ్య సంభవించింది. ఇతరుల, ముఖ్యంగా చెక్ దేశీయుల సంస్థల తోడ్పాటు లేకుండా తమ ఫ్యాక్టరీకి మనుగడే ఉండదనే సత్యాన్ని గ్రహించటానికి స్లావాకు వారికి సంకుచిత ప్రాంతీయ దృక్పథం అడ్డు రావటమనేది ప్రమాద భరిత మైన విషయం. కొందరు (స్లావాకు) ప్రముఖులు చెక్ జాతీయుల విషయంలో దురభిప్రాయం, ప్రతికూల దృక్పథం కలిగి ఉన్నారు. ఈ తప్పుడు ధోరణేవారిని బూర్జువా జాతీయవాదుల కౌగిట్లోకి పంపుతున్నది. ఆ విధంగా వారు పార్టీ ప్రతికూలాభిప్రాయాలను కీర్తింప చేసుకొన్నారు."

కమ్యూనిస్టు పారిశ్రామిక విధానం "స్లావాకియాలో అభివృద్ధి చెందటంలేదు" అని కోసిస్ కర్మాగారానికి చెందిన ఒక "ఇంజనీరు తైబార్" అన్న మాటలను ఒక సందర్భంలో ఈ పత్రిక ఉదాహరించింది.

ఇది ఇలా ఉండగా ప్రేగ్ ప్రభుత్వం ఏప్రిల్ విచారణలకు సంబంధించిన ఫలితాలు–ద్వితీయ ప్రపంచ సంగ్రామాంతంలో 8,728 మందిని హత్య జేశారనే నేరంమీద నలుగురు వ్యక్తులకు మరణశిక్ష, 22 మందికి జైలుశిక్ష విధించారనే వార్తలను ప్రకటిస్తూనే ఉన్నది. ఈ హత్యలు నాజీలు జరపగా చిన "స్లావాక్ ప్రజాపార్టీ ప్రభుత్వం" ఇచ్చిన శాసనాల క్రింద జరిగినవని ప్రేగ్ ప్రభుత్వం చెబుతున్నది.

18 సంవత్సరాలనాటి ఒక నేరాన్ని ఇంత ఆలస్యంగా "కనుగొనటం, దానితోపాటు కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా ప్రేగ్ ప్రభుత్వం ప్రచారం చేయటాన్నిబట్టి స్లావాక్ ప్రజలు కలిగిస్తున్న ఇబ్బందులను ఎదుర్కోవటానికే ప్రేగ్ ప్రభుత్వం ఇటువంటి ఎత్తుగడలు ప్రయోగిస్తున్నదని అర్థం చేసుకోవచ్చు

ఒక ప్రసారంలో ప్రేగ్ రేడియో ఇట్లా వక్కాణించింది: "కాథలిక్ చర్చి ముసుగు క్రింద పాశవిక చర్యలకు గడంగటం స్లావాక్ ఫాసిజంలోని ప్రత్యేకమైన తిరుగుబాటు లక్ష్యం."

కేంద్ర కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల స్లావాక్‌ల అసంతృప్తిని ఇటువంటి ప్రచారం ఏ విధంగానూ ఉపశమింపజేయలేదు.

—:బెంజమిన్ వెస్టు.

రాష్ట్ర ఎగువసభ ఎన్నికలు

ప్రజా సోషలిస్టుపార్టీ బలపరుస్తున్న అభ్యర్థులు

హైద్రాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరుగనున్న ఎన్నికలలో రాయలసీమ స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి ప్రజాసోషలిస్టు అభ్యర్థిగా శ్రీ జి. సి. వెంకన్నగారు పోటీ చేస్తున్నారు. ఈ కౌన్సిల్ ఎన్నికల సందర్భంలో ప్రజా సోషలిస్టుపార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల పేర్లు.

శ్రీ పి. మాధవరెడ్డిగారు (తెలంగాణా ఉత్తర స్థానిక సంస్థల నియోజక వర్గం) శ్రీ ప్రతాప లింగంగారు (తెలంగాణా దక్షిణ స్థానిక నియోజక వర్గం) శ్రీయుతులు పల్లెటి వెంకట కృష్ణారెడ్డి, డి. దశరథ రామయ్యగారలు (దక్షిణ సర్కారు స్థానిక సంస్థల నియోజక వర్గం) శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, సింగరాజు, రామకృష్ణయ్యగారలు (రాయలసీమ-నెల్లూరు ఉపాధ్యాయుల నియోజక వర్గం) శ్రీ యస్. యం. కొండసిగారు (తెలంగాణ పట్టభద్రుల నియోజక వర్గం).

మిస్ సైక్స్ చే పోచంపల్లి సందర్శన

హైద్రాబాద్, జూన్ 19

వ్రీముఖ విద్యావేత్త అయిన మిస్ మార్గరెట్ సైక్స్ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కన్వీనర్ ప్రభాకర్ శ్రీవెంట భూదాన జన్మస్థలమైన పోచంపల్లినిసందర్శించినది గతవారం.

మిస్ సైక్స్‌కు భూదాన ఉద్యమంలో ఎక్కువ ఆసక్తి ఉన్నది. పోచంపల్లిలో ప్రజలు కలసి కట్టుగా అన్ని పనులు చేసుకొని వెళ్ళుతుండటం ఈమెను అధికంగా ఆకర్షించినది.

కుటుంబప్రదర్శనలు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమిషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైద్రాబాదు, జూన్ 19

120-పేర్లు.	పల్లా	ఒక్కంటికి
దొడ్డులియ్యం	51-0-0	58-0-0
నెంబర్లు కొ॥	55-0-0	59-0-0
సాంబర్లు కొ॥	66-0-0	69-0-0
కూకలు	80-0-0	85-0-0
వరంగల్ సాం॥ కొ॥	67-0-0	70-0-0
కందులు పెద్దవి	54-0-0	57-11-0
కందులు చిన్నవి	47-0-0	49-4-0
మినుములు		54-8-0
పెసలు	45-8-0	48-0-0
శెనగ్లం	36-0-0	41-0-0
పెసర్లు కొత్తవి	67-8-0	71-8-0
తెల్లజొన్నలు	88-0-0	48-0-0
మరపశాయలు	150-0-	190-0-0
వస్తువు	48-0-0	59-0-0
పుల్లిగడ్డ కొ॥	14-0-0	17-8-0
చింకపండు కొ॥	48-0-0	65-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
లోధన్ శక్కర (సం॥18)		107-8-0
పెద్దకందిపప్పు	67-0-0	68-0-0
చన్నకందిపప్పు	63-0-0	64-0-0
పెసరపప్పు	54-0-0	55-0-0
పెసరపప్పు	85-0-0	90-0-0
మినుపప్పు	78-0-0	74-0-0
శంకపిండి		54-8-0

12 పేర్ల మణుగు

జొన్న	5-8-0	6-8-0
తెల్లిగడ్డ	6-0-0	9-0-0
పల్కు నూనె		15-8-0
తలుగడ్డలు		6-4-0

గొప్ప సితార్ ప్రోగ్రామ్

పండిత్ రవిశంకర్ గారు

ఉస్తాద్ అల్లారఖా (తబల)

ది లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యమున

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్)

శ్రీ భీమ్‌సేన్ సచార్

పోషకత్వములో హైద్రాబాద్‌నందు ప్రథమపర్యాయము

శనివారము (21-6-1958)

రాత్రి 8-30 గం॥

ప్రదర్శింపబడును

ఆంధ్రయువతి మండలిహాల్

(బర్కత్‌పురా, హైదరాబాద్)

ప్రవేశరుసుము: రు. 15/-, 10/-, 5/-; 3/-; 2/-

బుకింగ్ యందు రష్ చాల ఎక్కువగాఉన్నది.

మీ టికెట్లను నేడే కొనండి.

రిజర్వేషనులు:- ప్రభాత్ టాకీస్-హైదరాబాద్. ఫోన్. 4548.

వివరములకు: నసీరుద్దీన్ అహమద్, సెక్రెటరీలయన్స్‌క్లబ్ - హైద్రాబాద్. ఫోన్: 4484

BAHAR

అద్భుతమైన రెవసంయుక్త వారము

ఈ సంవత్సరమునకు ఇంపైన సంగీతము, మనోహర నృత్యములుగల ఉత్తమగాథ

అశోక్ పిక్చర్ "రాగిణి" వారి

తారాగణం: అశోక్‌కుమార్, కిశోర్, పద్మిని, నాదిర్ హుసేన్, సుందర్.

దర్శకత్వం & రచయిత. రాఖన్:

సంగీతం: ఓ. పి. నయ్యర్.

నేడు 3 ఆటలు: 3-0; 6-30; 9-30 గం॥

జమ్‌ఖుడ్ మహల్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

(Trupix) ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

నేటి పిల్లలను భావిభారత పౌరులుగా తయారుచేసే ఉపాధ్యాయుడు సమాజంలో ఎదుర్కొనే కష్టనిష్ఠురాలను యథాతథంగా చిత్రించే అపూర్వమైన చిత్రం

పద్మిని పిక్చర్స్ వారి

బడిపంతులు

(స్కూల్ మాస్టరు)

తారాగణం: బి. ఆర్. పంతులు, యం. వి. రాజమ్మ, జానకి, సూర్యకుమారి, ఉదయకుమార్, బి. సరోజ, శివాజీగణేశన్.

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు

సంగీతం: టి. జి. లింగప్ప

ప్రభాత్ & అలంకార్

హైద్రాబాదు సికింద్రాబాదు

(BAHAR) నేడు 3 ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

27-6-1958 (శుక్రవారము) మహత్తరమైన విడుదల

పూర్వపుచరిత్రనుండి గైకొనబడిన మరియొక మహత్తర ఉద్రేక పూరితమైన చిత్రము

వినోద ప్రొడక్షన్స్

* మహాదేవి *

(తెలుగు)

తా॥ సావిత్రి- ఎమ్. ఎన్. రాజన్- రామచంద్ర- వీరప్ప- మరియు మురళి-

దర్శకత్వం: సుందర్‌రావు

ఒకేప్రాయము

సాగర్ హైద్రాబాద్ & చిత్రా సికింద్రాబాద్

మరియు మార్కండేయ - వరంగల్.

పూర్ణా విడుదల

CIMA

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము నేటి రాత్రి

పత్రికా వార్తలు:

ఇంపైన సంగీతముతో నిత్యజీవితమును చిత్రించిన ఉత్తమగాథ. ది సన్‌డె స్టాండర్డ్. అడుగడుగునా వినోదఘటములు గలిగి, ప్రతివారిని ఆకర్షించుచున్నది. టైమ్స్ ఆఫ్ ఇండియా. అద్భుత నటనానైపుణ్యముగల అత్యుత్తమ చిత్రము. భారత్‌జ్యోతి.



పంచోలీ పిక్చర్స్ * ఫరిష్తా *

తారాగణం: సొహరాబ్ మోడి- అశోక్‌కుమార్- మీనాకుమారి- ముబారక్- మురాద్- అనితాగుహ (గెస్టారిస్ట్)

దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతం: ఓ. పి నయ్యర్.

దిల్‌షాద్- హైద్రాబాద్. & లిబర్టీ- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-0, 6-15; 9-30 గం॥

మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్ ద్వారా విడుదల,

32, మొదటి మెయిన్‌రోడ్, గాంధీనగరు బెంగుళూరు-9.

(Cima)

ఉపాధ్యాయనియోజక వర్గపు ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ ఎగువ సభకు చెందిన ఉపాధ్యాయ వర్గపు ఎన్నికల సందర్భమున ఉపాధ్యాయ పండిత పరిషదధ్యక్షులు "శిరోమణి" నటరాజ శర్మ గారు పండితులగు ఓటర్లకిట్లు మనవి చేయుచున్నారు;

ఉపాధ్యాయుల జాగోగులను గమనించి బోధకవర్గమునకు అనుకూల్యమును సంపాదించుటకై అభ్యర్థులు సంసిద్ధులైయుండుట ముదావహము. అభ్యర్థులగువారు బోధకవర్గమునందు అల్పసంఖ్యాకులగు పండితుల స్థితిగతులను ముఖ్యముగా దృష్టియందుంచుకొనవలసి యున్నది. విద్యాశాఖయందలి పండితుల స్థితిగతులను పరిశీలించి వారి కొఱకు అక్షరనుతీర్చవలసిన యవసరమెంతేనియుగలదు. కావునపండితులగు ఓటర్లు పండితులమేలునాశించు సహృదయులగు అభ్యర్థులకే తమ ఓట్లను వినియోగింప వలెనని ప్రార్థన.

మా నగదు కూపనులు కొని
మరియు
అదేరోజు సర్వీసు డిస్కౌంట్ పొందండి.
పరిశుభ్రతయే మా ప్రత్యేకత.
ఫ్యాయస్
A.A. ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్

నేడే 3-30 గం॥ మహత్తరమైన విడుదల.
శ్రీ శక్తి ఫిలిమ్స్ సమర్పించు
* హౌరా బ్రిడ్జి *

Shree Shakti Films
HOWRAH BRIDGE
Produced & Directed by SHAKTI SAMANTA • Music O.P.NAYYAR

సుందర్ కమ్మో, మదన్‌పురి, క్రిష్ణకాంత్.
నటవర్గము:- అశోక్‌కుమార్ - మధుబాల - కె. ఎన్. సింగ్ -
నిర్మాత దర్శకుడు :- శక్తిసామంత్.
సంగీతం :- ఓ. పి. నయ్యర్.
ప్యారడైజ్ సికింద్రాబాద్.
ఇప్పుడు విజయవంతముగా నడచుచున్నది.
రాయల్ హైదరాబాద్.
నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥
జగత్ పిక్చర్స్ రిలీజ్.
(Trupix)

కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

జూలై నెలనుండిహైదరాబాద్‌లో

హైదరాబాద్, జూన్ 19

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం వచ్చే జూలై నుండి హైదరాబాద్‌లో జరుగుతుంది. అమృతసర్ మహాసభ నిర్ణయాల అమలు, కిసాన్ వర్గంలో పార్టీ కృషి మున్నగు సమస్యలుపరిశీలనకువస్తాయి.

జర్నలిస్టుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 18. రాష్ట్రపతి ఆర్డినెన్సును పరిశీలించే నిమిత్తం భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కేంద్ర కార్యవర్గం జూలై 5, 6 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశమౌతుంది.

రాష్ట్రపతి రాక

జూన్ 20 వ తేదీ సాయింత్రం 6-15 గంటలకు పూనా ఎక్సుప్రెస్‌లో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేరి అక్కడినుండి బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి కారులో వెడుతారు.

ఆంధ్ర ఓరియంటల్ కళాశాల

ఈ నెల 28 వ తేదీన ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూన్ 19

ఆంధ్ర రచయితల సంఘం ప్రారంభిస్తున్న ఆంధ్ర ఓరియంటల్ కాలేజికి స్వామి వివేకానంద విద్యాసొసైటి మాధ్యమిక పాఠశాల నల్లకుంటలో ఈ నెల 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కేంద్ర రెవెన్యూ మరియు పౌర వ్యయ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. విద్యాశాఖ మంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

కైరోలో శ్రీ జహీర్ అహ్మద్

హైదరాబాద్, జూన్ 19

సమితి తరఫున మధ్య ప్రాచ్యం ఆఫ్రికాలలో పర్యటిస్తున్న జహీర్ అహ్మద్ తూర్పుఆఫ్రికాలో దాదాపు నాలుగువేలమైళ్ల పర్యటించి కైరోకు చేరుకున్నారు.

కైరోలోని భారతీయులు జహీర్ అహ్మద్‌ను సన్మానించారు. కైరోలో వీరు 25 జూన్ వరకుఉంటారు. అక్కడి నుండి జనీవా, ప్యారిస్, లండన్‌ల మీదుగా న్యూయార్కుకు వెళ్లుతారు. యునో సాంఘిక వ్యవహారాలబ్యూరో డైరెక్టర్‌గా పదవిని స్వీకరిస్తారు.

శ్రీ గోవిందదాస్

హైదరాబాద్, జూన్ 19

అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సభ్యుడు శ్రీ గోవిందదాస్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గాంధీ భవన్‌లో కాంగ్రెసు వర్కర్ల సమావేశంలో ప్రసంగిస్తారు. చింతలగూడా, ఖైరతాబాద్, ముషీరాబాద్, చుడీబజార్, కబూతర్ ఖానా, మలకపేట మండల కమిటీల నాయన రేపు సాయంత్రం సందర్శిస్తారు.

సెంట్రల్ రైల్వే

పత్రికటన

మరమ్మతుల కారణంగా 1958 జూన్ 20వ తేదీ శుక్రవారం 17,30 గంటలకు సికింద్రాబాద్‌నుండి బయలుదేరవలసిన నెం. 480 పటిన్ రైలు బండి నడువదని యిందు మూలకంగా ప్రజలకు తెలియ జేయబడుతున్నది.

ఆరోజున 18-45 గంటలకు సికింద్రాబాద్‌నుండి బయలుదేరే నెం. 332 ఫాస్టు ప్యాసింజర్ మాత్రం హుసేన్ సాగర్ జంక్షన్‌లోనూ, ఖైరతాబాద్‌లోనూ కూడ ఆగుతుంది.

సికింద్రాబాద్
19-6 58

సెంట్రల్ రైల్వే

రాబోవు వర్షాకాలమునకు సెంట్రల్ రైల్వే డ్రోణాచలం- సికింద్రాబాద్ మీటర్ గేజ్‌పైన రాత్రి సర్వీసుబండ్లు మార్చివేయబడి 1958 జూన్ 20 తేదీనుండి నెంబర్లు 85 & 86.

సికింద్రాబాద్- బెంగుళూరు సిటి ప్యాసింజరు బండ్లను సికింద్రాబాద్- డ్రోణాచలం ప్యాసింజర్లుగా మాత్రమే నడుపబడును.

దిగువ నవరింపబడిన రైళ్ళసమయములు.

సికింద్రాబాద్- డ్రోణాచలం సెక్షనులో మాత్రమే.

నెం. 86. ప్యాసింజర్. (దిగువకు చదువ వలెను)	నెం. 85 ప్యాసింజర్. (పైకిచదువ వలెను)
4- 45. బయలుదేరుట: డ్రోణాచలం చేరుట.	20-5.
14- 45. చేరుట. సికింద్రాబాద్-బయలుదేరుట	10-40

డ్రోణాచలం- కర్నూల్ టౌన్ ప్యాసింజర్ బండ్లు నెం. 567& 569న కూడా 20- 6-1958 దిగువ పరికారము సవరించనైనది.

నెం. 568 ప్యాసింజర్. (దిగువకు చదువ వలెను)	నెం. 569 ప్యాసింజర్. (పైకి చదువవలెను)
15-45 బయలుదేరుట: డ్రోణాచలం చేరుట 19-25.	
17-10 చేరుట: కర్నూల్ టౌన్ బయలుదేరుట 17-50.	

2. డ్రోణాచలం: బెంగుళూరు సిటిసెక్షనులో సికింద్రాబాద్- బెంగుళూరు సిటి ప్యాసింజర్ నెంబర్లు 85 మరియు 86 ప్రస్తుతము అమలులోనున్న వేళలకు బెంగుళూరు సిటి నుండి 20-6-58 నుండి మచిలీపట్నం -డ్రోణాచలం ప్యాసింజర్ బండ్లు నెం. 225 & 226 నడుపుటకు పొడిగించబడినవి.
3. నేరుగా ప్రయాణముచేయు ప్రయాణీకుల సౌకర్యమునకుగాను దిగువ చూపిన రైళ్ళకు బెంగుళూరు సిటి-సికింద్రాబాద్‌లమధ్య ఇదే తేదీమండి 1 & 111 తరగతులు గల త్రూ కోచీ ఒకటి నడుపబడును.

బెంగుళూరు సిటినుండి సికింద్రాబాద్

మైసూరు- హుబ్లి మెయిల్ నెం. 223./
బెంగుళూరుసిటి- గుంతకల్ సెక్షన్‌లో ప్యాసింజర్
గుంతకల్ -డ్రోణాచలం సెక్షనులో.
హుబ్లి- బెజవాడ ప్యాసింజరు నెం. 222. మరియు
డ్రోణాచలం- సికింద్రాబాద్ సెక్షన్‌లో,
డ్రోణాచలం- సికింద్రాబాద్, ఎక్స్‌ప్రెస్ నెం. 554.

సికింద్రాబాద్ నుండి బెంగుళూరు సిటి

సికింద్రాబాద్- డ్రోణాచలం సెక్షనులో- సికింద్రాబాద్- డ్రోణాచలం ఎక్స్‌ప్రెస్ నెం. 553.
డ్రోణాచలం- గుంతకల్ సెక్షన్‌లో నెం. 221.
బెజవాడ- హుబ్లి ప్యాసింజర్. మరియు.
గుంతకల్- బెంగుళూరు సిటి సెక్షనులో మెయిల్ నెం. 224.
హుబ్లి- మైసూరు ప్యాసింజర్.

ఈ త్రూకోచ్ సర్వీసు ప్రస్తుతము మైసూరు- సికింద్రాబాద్‌ల మధ్యన నడచుచున్న త్రూ కోచీలకు అదనముగా ఉండును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

నేటి రాత్రి నేటి రాత్రి
వినోదము, ఉల్లాసమునకు ఉత్తమ పౌరాణిక చిత్రము.

తా॥ నాగేశ్వరరావు, రఘురామయ్య, ఏ. వి. సుబ్బారావు.
జమున, మాలతి, సూర్యకళ, సూర్యకాంతం.
కమల్ & అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
మరియు రామా టాకీస్ - వరంగల్,
నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
ఫ్రమియా రిలీజ్.
(Trupix)

విజయవంతమైన 122 సంయుక్త రోజు.
బి. ఏ. యస్. ప్రొడక్షన్సు
* చెంచు లక్ష్మి *
తా॥ నాగేశ్వరరావు, అంజలిదేవి, రంగారావు, రేలంగి, పి. వి. సుబ్బారావు, సంధ్య, గుమ్మడి, ఇ. వి. సరోజ.
శీగల్ - ఖైరతాబాదు.
నేడు 3ఆటలు: 2-45, 6-15; 9-30 గం॥
(Cima) నవయుగ రిలీజ్.

పసిబిడ్డలను చదివించుటకు పాఠము
అ ఆ ఇ ఈ
పసిబిడ్డలు చాలా బలహీనులు మరియు పుష్టించిన వారగుటచే వారిని కాపాడుట ప్రథమనిది వారిలో బలమును చేకూర్చు కొనుశక్తి సామర్థ్యములు చాల ఉన్నప్పటికిగూడ వారికి శక్తి నిచ్చు ఆహారము ఆరోగ్యపదము పోషణము సక్రమంగా సమకూర్చినచో పెరుగుచున్నటు వంటి శరీరమునకు "నౌనెహాల్" అనుమందును వాడించినచో శరీరమునుగట్టి పడిదృఢముగా నుండి యితరఏజబ్బునుదానియ్యక కాపాడును.

నౌనెహాల్
పసిబిడ్డల ఆరోగ్యమును కాపాడును
నౌనెహాల్ గ్రైప్ సిరప్
(నీల రంగు డబ్బలో)
పిల్లల క్రింది రోగాలలో ఉపయోగ పడును
మలబద్ధకం ● అపచనం ● పాలుపోయుడం ● విరోచనాలు ● వండ్లువచ్చుట ● యత్రతమురిల్లె ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● నొప్పివచ్చుట సొల్లుకారుట ● దహం ● క్రమినాశన
నౌనెహాల్ బేబి టూనిక్
(ఎఱ్ఱ రంగు డబ్బలో)
శరీరక దౌర్బల్యం ● బాలక్షయ ● యెముకలు మెత్తబడుట నురియివంకరపోవుట లేకయెముకలమీద వాపువచ్చుట ● చిగుళ్లనాయుట ● రోగానివరగానంతర దౌర్బల్యం ● గజ్జి ● జోళ్లవాపుట ● నొప్పివచ్చుట ● పడిశము-దగ్గు ●
హందర్ద దవాఖాన (రజి) డిల్లి
బ్రాంచీలు:-
[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] దబీర్‌పుర.
[4] వరంగల్. [5] విజయవాడ.

నేడే బ్రహ్మాండమైన విడుదల.
పవిత్రమైన ప్రేమ భావముల చిత్రించిన మహోజ్వల గాథ.
భారతీయులకు ఉత్తమ వినోదరస చిత్రము.
"దాగ్" "పతిత" అండ్ సీమ చిత్రముల నిర్మాత
అమియా చక్రవర్తి సమర్పించు
* త్రిపుర *

నటవర్గము:-
* వైజయంతిమాల,
* బాలరాజ్ సహాని,
కమలాలక్ష్మణ్, జవహర్ కౌల్, షీలాకాశ్మీరి మరియు ఆగ.
దర్శకత్వం: అమియాచక్రవర్తి. సంగీతం: శంకర్ జైకిష.
ప్యాలెస్ & రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆదివారములు శుక్ర, శని, ఆదివారములు
4 ఆటలు: 12-30, 3-30, 6-30 మరియు 9-30 గం॥ 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
ప్యాలెస్‌లో సోమవారము నుండి గురువారము వరకు సా॥ 3-30 కు మ్యాటిని.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.
22-6-58 నుండి: ప్రకాష్ - గుల్బర్గా. పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.
(Trupix) రూపమ్ పిక్చర్స్ రిలీజ్.

ముచ్చటైన 3 వ వారము
మహత్తర సంగీతమయ చిత్రము
న్యూ లైట్ ఫిలిమ్స్
* చాల్ బాజ్ *

తా॥ రైరాజ్, కె. ఎన్. సింగ్, నిమి, షమ్మి, డేవిడ్ మరియు భగవాన్.
దర్శకత్వం: నానాభాయ్‌భట్.
సంగీతం: చిత్రగుప్త.
అశోక్ & మనోహర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥
(Trupix) విజయ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddi M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)